

సామాన్యుడి ఆయుధం

# ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక




prajalaastram999@gmail.com

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 264 ఎడిషన్: 4 ఆదివారం 2 -2-2025 వెల: 5/రూ -



## విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606




**రక్షణ బడ్జెట్ రూ.6.81 లక్షల కోట్లు.. ఏం చేస్తారో తెలుసా..?**

2లో



**నగల ధరలు తగ్గుతాయా..?**

2లో




**బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐలు**

2025-26 కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

# వేతన జీవులపై అనూహ్య కరుణ

## 2047 కల్లా వికసిత భారతే లక్ష్యం



**పది రంగాల్లో ప్రగతిపై ప్రత్యేక దృష్టి**

### సాగు, ఎంఎస్ఎంఈ, పెట్టుబడులే గ్రోత్ ఇంజన్లు

- ఆర్థికం సహా ఆరు కీలక రంగాల్లో భారీ సంస్కరణలు
- గమ్యస్థానం: వికసిత భారత్
- దారిదీపం: సమష్టి కృషి
- ఇంధనం: కొత్త తరం సంస్కరణలు

స్థూలంగా చెప్పాలంటే 2025%-%25 కేంద్ర బడ్జెట్లో నిర్మలమ ఆవిష్కరించిన పంచ రంగుల చిత్రం సారాంశమిదే! మధ్య తరగతి కొనుగోలు శక్తిని, తద్వారా అంతిమంగా ఆర్థిక వృద్ధి రేటును ఇతోధికంగా పెంచడం, ప్రైవేట్ రంగంలో పెట్టుబడులను విస్తృతపరచడమనే మోదీ ప్రభుత్వ లక్ష్యాలను బడ్జెట్లో ఘనంగానే ఆవిష్కరించారు విత్త మంత్రి. "ఇది సామాన్యుల బడ్జెట్. 2047 నాటికి వికసిత భారత్ కల సాకారం దిశగా ఇదో పెద్ద ముందడుగు" అని చెప్పుకున్నారు.


పౌరులందరి ప్రగతే (సబ్ కా వికాస్) లక్ష్యంగా పలు పథకాలను, చర్యలను ప్రతిపాదించారు. 'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్' అన్న తెలుగువారి అడుగుజాడ గురజాడ పంక్తులతో ప్రసంగం మొదలు పెట్టారు. 'పేదరికం లేని సమాజం, అందరికీ అందుబాటులో ఉండే నాణ్యమైన, పాఠశాల విద్య, వైద్య సదుపాయాలు, నైపుణ్యంతో కూడిన కార్మిక శక్తి%-%వారికి మెరుగైన ఉపాధి, మహిళల్లో కనీసం 70 శాతం మందికి ఆర్థిక కార్యకలాపాల్లో భాగస్వామ్యం, భారత్‌ను ప్రపంచ ఆహార పాత్రగా తీర్చిదిద్దేలా రైతన్నకు వెన్నుదన్నుగా నిలవడం' తమ ప్రభుత్వ లక్ష్యాలని పేర్కొన్నారు. వాటి సాధనకు 'ఆర్థిక వృద్ధి%-%ఉత్పాదకత, గ్రామీణ స్వావలంబన, వృద్ధి పథంలో సమష్టి అడుగులు, మేకిన్ ఇండియా ద్వారా నిర్మాణ రంగానికి పెద్దపీట, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు మరింత తోడ్పాటు, ఉద్యోగిత ఆధారిత వృద్ధి, మానవ వనరులపై భారీ పెట్టుబడులు, రక్షిత ఇంధన సరఫరాలు, ఎగుమతులు, ఇన్నోవేషన్లకు ఇతోధిక ప్రోత్సాహం'...

2లో


# రాష్ట్రానికి కేంద్రం దన్ను

- రాష్ట్రానికి నిధులు తెచ్చుకునేందుకు కేంద్ర బడ్జెట్‌లో పుష్కల అవకాశాలు
- మెట్రో రైలు, పోర్టులు, ఎయిర్‌పోర్టులకు మంచి రోజులు
- వ్యవసాయం, విద్య అభివృద్ధికి ఆస్కారం
- వ్యూహాత్మకంగా, ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లడమే కీలకం

అమరావతి: కేంద్రం ఇది వరకే హామీ ఇచ్చిన పోలవరం, విశాఖ ఉక్కు మినహా.. ఈ బడ్జెట్‌లో నేరుగా ఆంధ్రప్రదేశ్‌కు భారీ కేటాయింపులేమీ చూపించలేదు. అలాగని రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదని కాదు. అన్నీ బడ్జెట్‌లోనే చూపించరు. విశాఖ ఉక్కుకు ఇటీవల రూ.11,418 కోట్ల ప్యాకేజీ ప్రకటించడమే దానికి నిదర్శనం. 2024-25 బడ్జెట్‌లో ఆ ప్రతిపాదన లేదు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే ఆ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లడం, ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేయడంతో... గత నెలలో కేంద్రం ప్యాకేజీ ప్రకటించింది. 2024-25 బడ్జెట్ సవరించిన అంచనాల్లోనే రూ.8,423 కోట్లు చూపించింది.





2లో



# ఆప్ ఆశలపై ఐటీ దెబ్బ!

- భారీ ఐటీ మినహాయింపు ప్రకటనతోఆప్ శిబిరంలో ప్రకంపనలు
- ఢిల్లీలో 67 శాతమున్న మధ్యతరగతిపై గట్టి ప్రభావం!
- మూడు రోజుల్లోనే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్
- కేజ్రీవాల్ 'హ్యాట్రిక్' ఆశలకు గండి?

**దేశ భవిష్యత్‌కు ఈ బడ్జెట్ బ్లూ ప్రింట్: చంద్రబాబు**



# కేంద్ర బడ్జెట్‌పై సీఎం రేవంత్ అసంతృప్తి!

- రాష్ట్రం పెట్టిన ప్రతిపాదనలు, బడ్జెట్ కేటాయింపులపై ఆర్థికశాఖ అధికారులతో సమీక్ష
- సమావేశంలో పాల్గొన్న మంత్రులు, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి రామకృష్ణారావు
- బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై లేఖ రాసే యోచన
- రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పనపైనా చర్చ

2లో

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల సీఎం రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర మంత్రులను కలిసి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్టు సమాచారం. శనివారం లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆర్థికశాఖ ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.



## రక్షణ బడ్జెట్ రూ.6.81 లక్షల కోట్లు.. ఏం చేస్తారో తెలుసా..?

కేంద్ర బడ్జెట్ 2025-26లో రక్షణ రంగానికి రూ.6,81,210 కోట్లు కేటాయించారు. ఇది వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతీయ భద్రతా భూభాగంలో సాయుధ దళాలను ఆధునీకరించడానికి వ్యూహాత్మక నిబద్ధతను తెలియజేస్తుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రూ.6.22 లక్షల కోట్లతో పోలిస్తే ఈ కేటాయింపులు స్వల్పంగా పెరిగాయి. రక్షణ సామర్థ్యాలను పెంచడంపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

**రక్షణ బడ్జెట్‌లోని ముఖ్యాంశాలు**

మూలధన వ్యయంలో కొత్త ఆయుధాలు, విమానాలు, యుద్ధనౌకలు, ఇతర సైనిక హార్డ్‌వేర్లలో పెట్టుబడులు పెడుతారు. 2024-25లో మూలధన వ్యయం రూ.1.72 లక్షల కోట్లు కాగా, సవరించిన అంచనాలు రూ.1,59,500 కోట్లుగా ఉన్నాయి.

**రెవెన్యూ వ్యయం: రూ.4,88,822 కోట్లు**

ఇందులో రోజువారీ నిర్వహణ ఖర్చులు, జీతాలు, పింఛన్లు ఉంటాయి. సైనిక పింఛన్లకు రూ.1,60,795 కోట్లు కేటాయించడం రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతకు అద్దం పడుతోందని మంత్రి అన్నారు.

**ఆధునీకరణపై దృష్టి**

పెంచిన బడ్జెట్ కేటాయింపులు భారత సాయుధ దళాలలో ఆధునికీకరణ అవసరాన్ని తీర్చడానికి ఉద్దేశించినవి. ఆపరేషనల్ సంసిద్ధతను పెంపొందించడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక పరికరాలపై పెట్టుబడి పెట్టనున్నారు. సైనిక స్థావరాలు, శిక్షణ సౌకర్యాలు, లాజిస్టిక్స్‌తో సహా రక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఈ నిధులు ఉపయోగపడుతాయి. పటిష్టమైన రక్షణ వ్యవస్థను నిర్ధారించడానికి అత్యాధునిక ఆయుధ వ్యవస్థలు, విమానాలు, నౌకాదళ నౌకలను కొనుగోలు చేస్తారు.



## నగల ధరలు తగ్గుతాయా..?

కేంద్ర బడ్జెట్ 2025లో ఆభరణాలపై కస్టమ్స్ సుంకాలను గణనీయంగా తగ్గిస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఫిబ్రవరి 2, 2025 నుంచి ఆభరణాలపై కస్టమ్స్ సుంకాన్ని (ఐటమ్ కోడ్ 7113-విలువైన లోహం లేదా విలువైన లోహంతో కప్పబడిన ఆభరణాలు, భాగాలు) 25 శాతం నుంచి 20 శాతానికి తగ్గిస్తున్నట్లు చెప్పారు. అదనంగా ప్లాటినం ఆభరణాల తయారీలో ఉపయోగించే ప్రత్యేక వస్తువులపై సుంకాన్ని 25% నుంచి 5%కు తగ్గించారు. వినియోగదారులకు తక్కువ ధరలు: కస్టమ్స్ సుంకం తగ్గింపు వల్ల ఆభరణాల ధర తగ్గుతుందని, వినియోగదారులకు మరింత చౌకగా అవి లభిస్తాయని భావిస్తున్నారు. ఇది లగ్జరీ ఆభరణాల వినియోగదారులకు ప్రయోజనకరంగా ఉంటుంది. అధిక సుంకాలు తరచుగా ధరలు పెరిగేందుకు దారితీస్తాయి.

**దేశీయ డిమాండ్‌కు ఊతం**

ఆభరణాలు మరింత చౌకగా మారడంతో దేశీయ డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. ఇది దేశీయంగా తయారయ్యే ఆభరణాల అమ్మకాల వృద్ధికి తోడ్పడుతుంది.

**తయారీదారులకు లాభదాయం**


ప్లాటినం ఆభరణాల తయారీకి ఉపయోగించే వస్తువులపై సుంకాల తగ్గింపు వల్ల తయారీదారులకు పెట్టుబడి ఖర్చులు తగ్గినట్లవుతుంది. ఇది వారి లాభదాయకతను పెంచుతుంది. ఇది మొత్తం రత్నాలు, ఆభరణాల పరిశ్రమకు ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు.

## బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐలు

అధికమొత్తంలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ 2025 ప్రసంగంలో కీలక ప్రకటన చేశారు. బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) పరిమితిని 74% నుంచి 100%కు పెంచుతున్నట్లు తెలిపారు. ఈ మార్పు చాలా బీమా రంగంలో అవసరమైన మూలధనం సమకూరుతుందని, పోటీని పెంచుతుందని, దేశవ్యాప్తంగా బీమా వ్యాప్తిని మెరుగుపరుస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ చర్య 2047 నాటికి 'అందరికీ బీమా' అనే ప్రభుత్వ విజన్‌కు అనుగుణంగా ఉందని కొందరు అభిప్రాయపడుతున్నారు. విదేశీ పెట్టుబడులకు సంబంధించిన ప్రస్తుత నిబంధనలు, షరతులను సమీక్షించి కేంద్రం వాటిని సరళీకృతం చేయనుంది. ఎఫ్‌డీఐ పరిమితిని పెంచడం వల్ల మరిన్ని గ్లోబల్ ఇన్సూరెన్స్ కంపెనీలను ఆకర్షించడం, పోటీని పెంచడం, కొత్త మార్కెట్‌ను తీసుకురానున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. ఈ సంస్కరణ బీమా సంస్థలు ఒకే విధానంతో తమ వ్యాపారాన్ని నిర్వహించడానికి, కార్యకలాపాలను మరింత క్రమబద్ధీకరించడానికి అనుమతిస్తుంది.




# వేతన జీవులపై అనూహ్య కరుణ



(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం 2025%-%26 కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రూ.50,65,345 కోట్లతో కూడిన పద్దును పార్లమెంటుకు సమర్పించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ద్రవ్య లోటు 4.4 శాతం ఉండొచ్చని మంత్రి జోస్యం చెప్పారు. జీడీపీ వృద్ధి రేటు 6.3 శాతానికే పరిమితం కావచ్చన్న అంచనాల నేపథ్యంలో సంక్షేమాన్ని, సంస్కరణలను పరుగులు పెట్టించేలా పలు చర్యలను ప్రతిపాదించారు. 74 నిమిషాల బడ్జెట్ ప్రసంగంలో ఆమె ఏమేం చెప్పారంటే...

**పరిశ్రమలకు మహర్దశ**

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)ల్లో పెట్టుబడులను రెట్టింపునకు పైగా పెంచనున్నట్టు మంత్రి వివరించారు. "ప్రస్తుతం కోటికి పైగా ఎంఎస్ఎంఈల ద్వారా 7.5 కోట్ల మందికి పైగా ఉపాధి పొందుతున్నారు. వాటికి ఐదేళ్లలో రూ.1.5 లక్షల కోట్లకు పైగా రుణ సదుపాయం అందనుంది. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు రుణ పరిమితి రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు, స్టార్టప్‌లకు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెరగనుంది. తయారీ రంగంలో మేకిన్ ఇండియాకు మరింత ప్రాధాన్యం దక్కనుంది" అని చెప్పారు.

**చదువుకు జేజే**

ఈ ఏడాది మెడికల్ కాలేజీలు, బోధనాసుపత్రుల్లో 10 వేల అదనపు సీట్లు, ఐఐటీల్లో కనీసం 6,500 అదనపు సీట్లు అందుబాటులోకి రానున్నట్టు విత్త మంత్రి ప్రకటించారు. "రూ.500 కోట్లతో సాగు, ఆరోగ్యం తదితర రంగాల్లో కృత్రిమ మేధలో సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటవుతాయి. భారత్‌నెట్ ప్రాజెక్టు కింద గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలన్నింటికీ బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం అందుబాటులోకి తేనున్నాం. బాలల్లో శాస్త్రీయ జిజ్ఞాసను పెంపొందించేందుకు సర్కారీ స్కూళ్లలో వచ్చే ఐదేళ్లలో 50 వేల అటల్ టింకరింగ్ ల్యాబులు ఏర్పాటవుతాయి. 'భారతీయ భాషా పుస్తక్' పథకంతో స్థానిక భాషల్లోని ప్రభుత్వ పాఠ్య పుస్తకాలన్నీ డిజిటల్ రూపంలో అందుబాటులోకి వస్తాయి" అని తెలిపారు.

**పట్టణాలకు ప్రాధాన్యం**

పట్టణాలను గ్రోత్ హబ్‌లుగా తీర్చిదిద్దడానికి రూ.లక్ష కోట్లతో అర్బన్ చాలెంజ్ ఫండ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా అమలు చేసే ప్రతి పథకంలోనూ నాలుగో వంతు నిధులను కేంద్రం అందజేస్తుంది. 2047 కల్లా కనీసం 100 గిగావాట్ల అణు విద్యుదుత్పత్తే లక్ష్యంగా న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు.

**మెడికల్ టూరిజానికి ఊపు**

మెడికల్ టూరిజంలో భాగంగా రూ.20 వేల కోట్లతో 'హీల్ ఇన్ ఇండియా' పథకాన్ని ప్రకటించారు. దేశవ్యాప్తంగా మరో 50 పర్యాటక ప్రాంతాలను స్థానిక ఉపాధి కేంద్రాలుగా తీర్చిదిద్దుతామన్నారు. మరో 120 పట్టణాలను ఉడాన్ పథకం పరిధిలోకి తేవడం ద్వారా వచ్చే పదేళ్లలో మరో 4 కోట్ల మందికి విమాన ప్రయాణాన్ని అందుబాటులోకి తెస్తామని మంత్రి చెప్పారు. అంతర్జాతీయ వాణిజ్యానికి సంబంధించి సింగిల్ విండో సదుపాయంగా 'భారత్ ట్రేడ్‌నెట్'ను అందుబాటులోకి తెస్తామన్నారు.

**సాగుకు పట్టం...**

వ్యవసాయ రంగానికి పట్టం కట్టేందుకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని నిర్మల ప్రకటించారు. "7.7 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూర్చేలా కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నాం. అసోంలో 12.7 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంలో భారీ యూరియా ప్లాంటు ఏర్పాటవనుంది. వ్యవసాయోత్పత్తి, నిల్వ సామర్థ్యం పెంపు తదితర లక్ష్యాలతో రాష్ట్రాల భాగస్వామ్యంతో 100 జిల్లాల్లో ప్రధానమంత్రి ధనధాన్య కృషీ యోజన అమలవనుంది. రూరల్ ప్రాస్పరిటీ అండ్ రెజీలియన్స్ పథకంతో ఈ పథకంతో గ్రామీణ మహిళలు, యువ రైతులు, చిన్న, సన్నకారు రైతులకు బాగా లబ్ధి చేకూరుతుంది. వంట నూనెల ఉత్పత్తి తృణధాన్యాల సాగులో ఆత్మనిర్భరత సాధనకు ప్రాధాన్యమిస్తున్నాం. కూరగాయ లు, పళ్ల సాగుకు సమగ్ర పథకం తేనున్నాం. జన్యు బ్యాంకుల ద్వారా విత్తన నిల్వ సా మర్థ్యం పెంపొందిస్తాం" అని వివరించారు.

### ఇది ప్రజల బడ్జెట్: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ప్రజల బడ్జెట్‌గా అభివర్ణించారు. ఇది ప్రతి భారతీయుడి కలలను నెరవేరుస్తుందని అన్నారు. బడ్జెట్‌లో తీసుకున్న చర్యలవల్ల ప్రజల మధ్య మరింత డబ్బు చలామణి అవుతుందని, ఆయా రంగాల్లో పెట్టుబడులకు ఊతం ఇస్తుందని, ఇది దేశ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.



# కేంద్ర బడ్జెట్‌పై సీఎం రేవంత్ అసంతృప్తి!

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా రాష్ట్రం నుంచి కేంద్రానికి చేసిన ప్రతిపాదనలు, బడ్జెట్‌లో కేంద్రం చేసిన కేటాయింపులపై ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సీఎంతో పాటు మంత్రులకు వివరించారు. రాష్ట్రానికి ప్రత్యేక కేటాయింపులు ఏమీ లేవని, కేంద్ర పన్నుల్లో వాటా, గ్రాంట్లు, సీఎస్ఎస్ పథకాల ద్వారా నిధులు, అన్ని రాష్ట్రాలతోపాటు మౌలిక సౌకర్యాల కల్పనలో భాగంగా వచ్చే నిధులు మాత్రమే కేంద్ర బడ్జెట్ ద్వారా రాష్ట్రానికి వస్తాయని ఆయన వివరించినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసే అంశాన్ని పరిశీలించాలని సీఎం కోరినట్టు సమాచారం. రాష్ట్రానికి ఏ ఒక్క పథకానికి నిధులు ప్రత్యేకంగా లేని అంశంపై పార్లమెంట్ సభ్యులు లోక్‌సభలో గట్టిగా నిలదీసే అంశాన్ని కూడా చర్చించినట్టు తెలిసింది. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్న ఏ ఒక్క ప్రాజెక్టుకు నిధులు సమకూరేలా చర్యలు తీసుకోకపోవడంపై సీఎం రేవంత్‌రెడ్డి తన అసంతృప్తి వ్యక్తం చేసినట్టు చెబుతున్నారు. సమావేశాలు ముగిసేలోగా రాష్ట్రానికి న్యాయం జరిగేలా లోక్‌సభలో ఎంపీలు పోరాటం సాగించాలన్న అభిప్రాయాన్ని సీఎం వ్యక్తం చేశారంటున్నారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్రానికి లేఖ రాసే అంశాన్ని కూడా పరిశీలించినట్టు తెలిసింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికిగాను రాష్ట్ర ప్రభుత్వం తయారు చేయాల్సిన బడ్జెట్ ప్రతిపాదనలు, ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఖర్చుల వివరాలను కూడా సీఎం, మంత్రులు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర బడ్జెట్‌ను వాస్తవానికి అనుగుణంగా తయారు చేయాలని, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా తయారు చేయాలని సీఎం ఆర్థికశాఖ అధికారులను ఆదేశించారు.

## రాష్ట్రానికి కేంద్రం దన్ను

(మొదటి పేజీ తరువాయి)

ఈ బడ్జెట్‌లో మిగతా రూ.2,995 కోట్లు ప్రతిపాదించింది. రాష్ట్ర ప్రభుత్వం పట్టుబట్టి, మన అవసరాల్ని, వివరించి, కేంద్రాన్ని ఒప్పించడం ద్వారా బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయించిన నిధుల నుంచి మెజారిటీ వాటా రాబట్టుకోవచ్చుడానికి విశాఖ ఉక్కు ప్యాకేజీయే నిదర్శనం. ఇలాగే వ్యూహాత్మకంగా, ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లి కేంద్రాన్ని ఒప్పించి, నిధులు తెచ్చుకోవడానికి ఈ పద్దులోనూ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

**గరిష్ఠ ప్రయోజనం పొందే వీలు**

2024తో ముగిసిన జలజీవన్ మిషన్ గడువును కేంద్రం 2028 వరకు పొడిగించింది. దీంతో రాష్ట్రం గరిష్ఠ ప్రయోజనం పొందే వీలుంది. పెద్ద రాష్ట్రాల్లో మెట్రో రైలు ప్రాజెక్టు లేని ఏకైక రాష్ట్రం ఏపీనే. విశాఖ, విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టులకు తొలి దశలో రూ.22 వేల కోట్ల నిధులు కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్రానికి డీపీఆర్‌లు కూడా పంపింది. గట్టిగా ప్రయత్నిస్తే ఈ ప్రాజెక్టులకు నిధులు తెచ్చుకోవచ్చు.కొత్తగా 120 విమానాశ్రయాలు అభివృద్ధి చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించడం.. రాష్ట్రంలో ఏడు కొత్త విమానాశ్రయాల్ని అభివృద్ధి చేయాలన్న ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యసాధనలో తోడ్పడుతుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్ని అనుసంధానిస్తూ విమాన సర్వీసులు నడిపేందుకు ఉడాన్ పథకం ఎంతో ఉపయోగం. పౌరవిమానయానశాఖ మంత్రిగా రామ్మోహన్‌నాయుడు ఉండటం కలిసొచ్చే అంశం. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ కింద రూ.3 వేల కోట్లు, గ్రామీణ్ యోజన కింద రూ.1,500 కోట్ల వరకు తెచ్చుకునే వీలుంది. వీటితో పట్టణ ప్రాంతాల్లో 7 లక్షల ఇళ్లు, గ్రామాల్లో 1.60 లక్షల గృహాలు పూర్తి చేయవచ్చు.

కొత్తగా అమల్లోకి రానున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన-2.0కి కేటాయించిన రూ.3,500 కోట్లలో రూ.200 కోట్లు, పరిశ్రమల్లోని కార్మికుల కోసం తెచ్చిన 'ఇండస్ట్రియల్ హౌసింగ్' పథకం నుంచి రూ.200 కోట్లు దక్కే అవకాశముంది. నౌకా వాణిజ్యానికి ఏపీని గేట్‌వేగా మార్చాలని చంద్రబాబు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. మారిటైమ్ బోర్డుకు ఈ బడ్జెట్‌లో కేటాయించిన రూ.25 వేల కోట్లలో మెజారిటీ నిధులు తెచ్చుకునే వెసులుబాటు ఉంది. ఎంఎస్ఎంఈలకు రుణ పరిమితిని రూ.5 కోట్ల నుంచి రూ.7 కోట్లకు, స్టార్టప్‌లకు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెంచడం ఆయా రంగాల అభివృద్ధికి తోడ్పడుతుంది. 'అర్బన్ ఛాలెంజ్ ఫండ్' కింద ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించిన రూ.10,000 కోట్ల నుంచి నిధులు తెచ్చుకోవచ్చు. ఈ బడ్జెట్ ప్రకారం కేంద్ర పన్నుల్లో ఆంధ్రప్రదేశ్ వాటాగా రూ.57,566 కోట్లు వస్తుంది. గత బడ్జెట్‌తో పోలిస్తే సుమారు రూ.7 వేల కోట్లు పెరిగింది.

## ఆప్ ఆశలపై ఐటీ దెబ్బ!

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ సారథి అరవింద్ కేజ్రీవాల్ హ్యాట్రిక్ ఆశలకు ఎలాగైనా గండి కొట్టేందుకు కృతనిశ్చయంతో ఉన్న మోదీ సర్కారు ప్రచారం చివరి దశకు చేరిన వేళ తురుపుముక్కను గురి చూసి మరీ వదిలింది. రాజధానిలో మూడొంతుల దాకా ఉన్న వేతన జీవులను ఆకట్టుకునేలా 'ఐటీ మినహాయింపుల' అస్త్రాన్ని ప్రయోగించింది! వారికి ఆదాయ పన్ను మినహాయింపు పరిధిని ఎవరూ ఊహించని విధంగా ఏకంగా రూ.12 లక్షలకు పెంచింది. శనివారం నాటి కేంద్ర బడ్జెట్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ మేరకు చేసిన ప్రకటన ఆప్ శిబిరంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇది నిజంగా మోదీ మాస్టర్‌స్ట్రోకేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరో మూడు రోజుల్లో (బుధవారం) జరగనున్న ఢిల్లీ ఎన్నికల పోలింగ్‌లో ఐటీ మినహాయింపు ప్రభావం గట్టిగానే ఉండగలదని వారంటున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ మధ్య ప్రతిష్టాత్మక పోరుకు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు వేదికగా మారాయి. పాతికేళ్ల తర్వాత ఎలాగైనా గెలుపు ముఖం చూసేందుకు కాషాయ పార్టీ, వరుసగా మూడో విజయం కోసం ఆప్ ఇప్పటికే ఓటర్లకు లెక్కలేనన్ని వాగ్దానాలు చేశాయి. రాజధాని జనాభాలో 97 శాతం నగర, పట్టణ ప్రాంతాల్లోనే నివసిస్తున్నారు. వారిలోనూ మధ్య తరగతి వర్గం ఏకంగా 67 శాతానికి పైగా ఉంది. దాంతో వాళ్లను ఆకట్టుకోవడానికి రెండు పార్టీలూ శాయశక్తులా ప్రయత్నిస్తున్నాయి. పదేళ్లపాటు సామాన్యులు, అల్పాదాయ వర్గాలే లక్ష్యంగా సంక్షేమ, అభవృద్ధి పథకాలు అమలు చేస్తూ వచ్చిన ఆప్ ఈసారి ప్రభుత్వ వ్యతిరేకత, కేజ్రీవాల్‌పై అవినీతి మచ్చ తదితరాలతో సతమతమవుతోంది. ఈ ప్రతికూలతలను అధిగమించేందుకు మిడిల్‌క్లాస్‌పై గట్టిగా దృష్టి సారించింది.

### దేశ భవిష్యత్‌కు ఈ బడ్జెట్ బ్లూ ప్రింట్: చంద్రబాబు

వెలగపూడి ఎ వికసిత్ భారత్ విజన్‌ను ప్రతిబింభించేలా కేంద్ర బడ్జెట్ ఉందని ప్రశంసించారు ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు. మహిళా, పేదల, యువత, వ్యవసాయదారుల సంక్షేమానికి బడ్జెట్ పెద్దపీట వేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2025-26పై ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్‌ను ఆమె ప్రవేశపెట్టారని ర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో ఆరు కీలక రంగాల్లో అభివృద్ధికి ఈ బడ్జెట్ మార్గదర్శకతం చేస్తోందన్నారు చంద్రబాబు. జాతీయ సౌభాగ్యానికి ఈ బడ్జెట్ ఓ ముందడుగు అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్‌కు ఈ బడ్జెట్ బ్లూ ప్రింట్ లాంటిదన్నారాయన.

అస్త్రం
ప్రజల
ఆదివారం
2-2-2025

# తురువోలులో జంతు సంక్షేమ పక్షోత్సవాలు





**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** మానవజాతి మనుగడలో కీలక పాత్ర వహిస్తున్న జంతువుల పట్ల మానవజాతి తీసుకోవలసిన జాగ్రత్తలను జంతు సంక్షేమ పక్షోత్సవాలు లో భాగంగా మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా. వి. చిట్టినాయుడు తురువోలు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని విద్యార్థులకు వివరించారు. ఎండాకాలంలో పశు పక్ష్యాదులు నీళ్ళు లేక, తిండి లేక ఇబ్బంది పడేటటువంటి అవకాశం ఉంటుంది కనుక మీ పరిధిలో మీ ఇంటి పరిసరాలలో వాటికి అవసరమైన నీరు గింజలు అందుబాటులో ఉంచడం లాంటి సేవా కార్యక్రమాలు అలవర్చుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాలు తగ్గించి జంతువుల ఆరోగ్యం సంరక్షించాలని, రోడ్డు పక్కన ఏదైనా పశువులకు యాక్సిడెంట్ జరిగినపుడు వెంటనే పశు వైద్య సిబ్బందికి సమాచారం ఇచ్చి అవసరమైన ప్రథమ చికిత్స చేయించాలన్నారు. పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాధి టీకాలు వేయించి రేబిస్ వ్యాధి బారి నుంచి కాపాడాలన్నారు . వీధి కుక్కలకు, పశువులకు ఏదైనా వ్యాధి బారిన పడితే పశువైద్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. జంతువులను ఎవరైనా హింసించిన, వాటి పట్ల క్రూరంగా ప్రవర్తించిన, చంపిన కఠినమైన చట్టాలు ఉన్నాయని చెప్పారు. దేవాలయాలు వీధుల వంటి ప్రదేశాలలో జంతువులను వధించడం చట్ట విరుద్ధం, గాయ పరచడం, ఆహారం ఇవ్వడం లేదా శబ్ధం లేదా ఇతరత్రా ఏదైనా జంతువులకు ఇబ్బంది కలిగించడం నిషేడించబడిందని, కావున ఎవరైనా జంతువుల పట్ల క్రూరంగా వ్యవహరిస్తే జంతువులపై క్రూరత్వ నిరోధక చట్టం 1960, వన్యప్రాణి (రక్షణ) చట్టం, 1972 ప్రకారం శిక్షార్హులు అవుతారని, జంతువుల రవాణా నియమాలు, 1978 ప్రకారం రవాణా సమయంలో జంతువు ఆరోగ్యంగా మంచి స్టితిలో ఉండాలని, అనారోగ్య%శీ%తో ఉన్న లేదా రవాణాకు పనికిరాని జంతువును రవాణా చేయకూడదని, గర్భిణీ చాలా చిన్న జంతు వులను విడిగా రవాణా చేయాలని, ఒకే వాహనంలో పశువులను ఎక్కువగా ఇరికించి రవాణా చేయకూడదని తెలియజేసారు.

పర్యావరణంలో మూగజీవాలు సమపాళ్లలో ఉన్నపుడే మానవుల మనుగడసాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెదగోగాడ పశు వైద్యాధికారి డా. రాఘవమ్మ, హెడ్ మాస్టర్ రామక్రిష్ణ, జి. పి. నాయుడు పశు వైద్య సహాయకులు రాజేష్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సు




**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లోశాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన త్వరలో జరగబోయే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరం, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు పాల్గొన్నారు. కొవ్వూరు నియోజకవర్గం మూడు మండల ల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బూత్ , క్లస్టర్ ఇన్చార్జిలు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సార్వత్వ ఎన్నికల ముందు సమన్వయంతో పనిచేసినట్టుగా ఇప్పుడు అదే విధంగా పనిచేయాలని భారీ మెజారిటీతో ఎమ్మెల్సీ ని గెలిపించుకోవాలని, దీనికి ప్రతి ఒక్కరు సహకారం అందించాలన్నారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ ప్రతి 40 ఓట్లకు ఒక ఇన్చార్జిని పెట్టాలని అతను ప్రతిరోజు ప్రచారం చేయాలనిసూచించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరం మాట్లాడుతూ ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ప్రతి ఒక్కరూ నా విజయానికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలోతూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కిన నాగేంద్ర,జనసేన ఇంచార్జ్ టీవీ రామారావు, దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నల గడ్డ సుబ్బారాయ చౌదరి, కో-ఆపరేటర్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ, బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన



**ముంచంగి పుట్టు అస్త్రం ప్రతినిధి :** నాబార్డ్ వారి ఆర్థిక సహాయంతో భారతీయ స్టేట్ బ్యాంక్ విశాఖపట్నం రీజనల్ మేనేజర్ వారి ఆదేశానుసారం ఎస్బిఐ ముంచంగిపుట్టు బ్రాంచ్ మేనేజర్ కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. రాజమహేంద్రవరం విభూతి బ్రదర్స్ కళాజాత బృందం వారిచే మెజీషియన్ మ్యాజిక్ షో, వీధి నాటిక, జానపద గీతాలు, హాస్యవల్ల రీ తో బ్యాంకు పథకాలు, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం, 436 ప్రధానమంత్రి జీవన్ జ్యోతి ,20 ఎస్ బి ఐ జనరల్ ఇన్సూరెన్స్ వెయ్యి రూపాయలు ఎన్పీఎస్ వాత్సల్య పీఎం విశ్వకర్మ, ముద్ర రుణాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించాలని కేసీసీ రెన్యువల్స్ కోసం మనకు తెలియని వారికి మన బ్యాంకు డీటెయిల్స్ చెప్పకూడదని, సైబర్ మోసానికి గురి అయినట్లయితే 1930 నెంబర్ కి కాల్ చేసి తెలియపరచాలని కళాజాత ద్వారా తెలియపరిచారు. ఈ కళాజాత ముంచంగిపుట్టు, సుజన కోట గ్రామాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు రైతులు మహిళలు డ్వాక్రా సంఘాలు పాల్గొన్నారు.

## కంటైనర్,ద్విచక్ర వాహనం ఢీ ఇరువురు మృతి





**ఎటపాక అస్త్రం ప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గోపాలపురం గ్రామం వద్ద ఎదురెదురుగా వస్తున్న కంటైనర్,ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఇరువురు వ్యక్తులు ప్రమాద స్థలంలోనే అక్కడకక్కడే మృతి చెందారు. సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. అల్లూరి జిల్లా ఎటపాక మండలం కన్నాపురం గ్రామానికి చెందిన బావ బావమరుదులు తమ సమీప బంధువులు భద్రాచలంలోని ఆసుపత్రిలో వైద్యం చికిత్స పొందుతుండడం తో బంధువులను పరామర్శించడానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో చింతూరు వైపు నుండి వస్తున్న సిజి 07 సీసీ 0739 నంబరు గల కంటైనర్ భద్రాచలం వైపు నుండి వస్తున్న ద్విచక్ర వాహనం జనవరి 1 శుక్రవారం సుమారు 9:45 సమయంలో ఎదురు ఎదురుగా రెండు వాహనాలు ఒకదానికొకటి ఢీకొనడంతో ఇరువురు వ్యక్తులు ప్రమాద స్థలంలోనే మృతి చెందారని,మృతులు కన్నాయిగూడెం గ్రామానికి చెందిన కురసం భద్రయ్య(41),కడియం రాజారావు (31) అనే వ్యక్తులుగా గుర్తించడం జరిగింది. ప్రమాద ఘటన తెలుసుకున్న ఎస్సై జి.అప్పలరాజు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ ప్రమాదంలో ఒకే గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులు మృతి చెందడంపై తల్లిదండ్రులు,బంధువులు,గ్రామస్తులు శోకసముద్రంలో మునిగిపోయారు.

# ముగిసిన ఉచిత పశువైద్య శిబిరాలు: పశు వైద్యాధికారి రాజేష్



**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి :** ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాల వారోత్సవాలు ముగించినట్లు వైద్యాధికారి రాజేష్ తెలిపారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలోని మర్రివాడ పంచాయతీలో డాక్టర్ కే రాజేష్ కుమార్, రత్నంపేట పంచాయతీలో డాక్టర్ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు పంచాయతీల్లో 60 అనారోగ్య పశువులకు వైద్యాధికారులు సిబ్బంది వైద్యం అందించారు. 110 పెద్ద పశువులకు, 34 పెయ్యలకు, 122 గొర్రెలు, మేకలకు "నట్టల" నివారణ మందులు వేశారు. 20 గొర్రెలకు,30 కోళ్లకు ముందస్తుగా రోగ నిరోధక టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కె రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 20 నుంచి 31 వరకు ఈ కార్యక్రమం నిర్వహించామని. 11 రోజుల నుండి మండలంలోని అన్ని పంచాయతీలలో ఈ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు కార్యక్రమం నిర్వహించామని ఆయా గ్రామంలోని పశు పోషకులు, గొర్రెలు, మేకల కాపరస్తులు, కోళ్ల పెంపకదారులు ఈ ఆరోగ్య శిబిరాలని సద్వినియోగం చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. జనవరి 31 తో ఈ కార్యక్రమం ముగిసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే రాజేష్ కుమార్,డాక్టర్ ప్రసన్న కుమార్, వెటర్నరీ అసిస్టెంట్ డి శ్రీనివాస్, సిబ్బంది గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



## క్యాన్సర్‌తో బాలుడుకి తీవ్ర అనారోగ్యం

### దాతలు సహకరించాలి.. జనసేన మండల నేతలు

**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి :** బ్లడ్ క్యాన్సర్ తో తీవ్ర అనారోగ్యానికి గురైన బాలుడిని ఆదుకొని విరాళాలు ఇవ్వాలని జనసేన మండల అధ్యక్షుడు గూడెం లక్ష్మణ్ కోరారు. శునివారం జనసేన బూత్ కమిటీ చైర్మన్ సాగిన బుజ్జిబాబు, గూడెపు శేషబాబు తో కలిసి క్యాన్సర్ తో బాధపడుతున్న. గోకిరి శ్యాం ప్రకాష్ కలిసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ నుండి టిడిపి పార్టీ నుండి ఒక యువనేత కలిసి గతంలో కెమో తెరిపి ఐదు ఆరు సార్లు చేయించామని, అయినా ఆ క్యాన్సర్ తీవ్ర స్థాయిలో పెరిగిపోవడంతో జనసేన పార్టీ నుండి కొంత ఆర్థిక సహాయం అందిస్తున్నా మన్నారు. శ్యాం ప్రకాష్ ని పాడేరు జనసేన ఇన్చార్జి ఒంపూరు గంగులయ్య వద్దకు తీసుకు వెళ్లే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ పీట సుధీర్ బాబు, పూర్ర రాజేష్, మండల ప్రధాన కార్యకర్త నాగేంద్రబాబు, అధికార ప్రతినిధి రాఘవ రాజు బంగారు బాబు పాల్గొన్నారు.

## నేడు దేవరాపల్లిలో మండల దళిత ఐక్యవేదిక సమావేశం



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండల కేంద్రంలోని దేవరాపల్లిలో ఆదివారం మండల దళిత సంఘాల ఐక్య వేదిక సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల నాయకులు కాటపల్లి అప్పారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక అంబేద్కర్ కాలనీలోని సన్యాసమ్మ ఆలయం ఆవరణలో మధ్యాహ్నం 2 గంటలకు ఈ సమావేశం జరుగుతుందన్నారు. దళిత సంఘాల ఐక్యతతో నూతన సంఘం ఆవిర్భావం ప్రకటన, నూతన కార్యవర్గం ఏర్పాటు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల దళిత సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని మండల నాయకులు కాటపల్లి అప్పారావు కోరారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ సీతారాముల వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం..

### నేడు భారీగా అన్న వితరణ కార్యక్రమం.



**విజయనగరం అస్త్రం ప్రతినిధి :** జిల్లా చీపురుపల్లి మండలం పోలీస్ స్టేషన్ ఆవరణం సెగిడివిదీలో శ్రీశ్రీశ్రీ సీతారాముల వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిరహిస్తామని ఆలయ కమిటీ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. 2025 జనవరి 30, 31, ఫిబ్రవరి 1,2 తేదీలలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని జరుపుకుంటూ ఫిబ్రవరి 2వ తేదీన భారీ అన్న వితరణ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. భక్తులు యావన్మంది అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొని శ్రీ శ్రీ శ్రీ సీతారాముల వారి దీవెనలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బుంగ కనకరాజు, బుంగ మహేష్ అలిగి శ్రీను, రంగబాబు, బుంగ సంతోష్ శ్రీను సన్యాసిమెంంబర్స్ భోగాపురపు వాయునందన శర్మ పాల్గొన్నారు.

## చిల్లర వ్యాపారులతో ప్రజలకు ఇక్కట్లు



**ముంచింగి పుట్టు అస్త్రం ప్రతినిధి:** మండల కేంద్రంలో చిల్లర వ్యాపారులతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక నాలురోడ్ల కూడలి వద్ద ఇరువైపులా తోపుడుబళ్ళతో యాపిల్ దానిమ్మ ద్రాక్ష నారింజ బత్తాయి జామ పల్లు వ్యాపారస్తులు నాలుగు రోడ్ల కూడల వద్ద ట్రాఫిక్ ని తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. గత శనివారం తోపుడు బల్ల వ్యాపారస్తుల నిర్లక్ష్య కారణంగా రెండు నిండు ప్రాణాలు ప్రాణాపాయం నుండి నాలుగు రోడ్ల కూడలి వద్ద తోపుడు బండ్లు పెట్టి వ్యాపారం కొనసాగిస్తున్న సమయంలో వారపు సంత ముగించుకొని జోలపుట్టు వైపు వెళుతున్న భారీ లారీ అకస్మాత్తుగా వెనకకు రావటంతో చాకచక్యంగా రెండు ద్విచక్ర వాహనదారులు ప్రాణం కాపాడుకున్న సంఘటన చోటుచేసుకుంది. మండల కేంద్రంలో జరిగే ప్రతి శనివార పు సంత పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తూ ఉన్న ఉన్నప్పటికీ కొంతమేర సమస్య తీరిందని వారపు సంతకు వచ్చిన ప్రజలు ఊపిరి పీల్చుకుంటే. మైదన ప్రాంతాలకు చెందిన పల్లు వ్యాపారస్తులు నాలుగు రొడ్లకూడాలి ఇరు వైపులా విచ్చలవిడిగా తోపుడు బల్లు పెట్టీ వ్యాపారం కొనసాగిస్తూ ఉండటంతో వారపు సంత ముగించుకుని తిరుగు ప్రయాణంలో వెళుతున్న వాహనాల తీవ్రమైన ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందు పడుతున్న వాహన చోదకులు ప్రజలు ఇప్పటికైనా తోపుడుబండ్ల వ్యాపరస్తులపై సంబంధించిన అధికారులు చర్యలు చేపట్టాలని వారపు సంతకు వచ్చిన ప్రజలు మోహన్ పూర్ణ అర్జున్ సీతారాం కసుబాబు గణపతి కోరుతున్నారు.

## కుంభమేళకు ఆర్టీసీ బస్సులు

**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** ఉత్తరప్రదేశ్ ప్రయోగరాజ్ లో జరుగుతున్న కుంభమేళాకు కొవ్వూరు ఆర్టీసీ డిపో నుంచి సూపర్ లగ్జరీ స్లీపర్ రెండు బస్సులను కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ వై. వి వి ఎన్ కుమార్ మాట్లాడుతూ2025 ఫిబ్రవరి 1 న బయలుదేరి వెళ్లి. తిరిగి 2025 ఫిబ్రవరి 8 న బస్సులు వచ్చునని.ప్రయాణికులకు ప్రతిరోజు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం రాత్రికి అల్పాహారం ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ప్రయాణికుడికి ఐడి కార్డు ఇవ్వబడిందని. మెడికల్ కిట్ ఏర్పాటు చేయడమైనదని, ప్రయాణికులు క్షేమంగా వెళ్లి రావాలని అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కొవ్వూరు డిపో పై భక్తులకున్న విశేష ఆదరణ కారణంగానే కుంభమేళకు బస్సులు పంపిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రయాణిక భక్తులకు పళ్లు అల్పాహారాలని అందజేశారు. క్షేమంగా వెళ్లి రావాలని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, జనసేన ఇంచార్జ్ టీవీ రామారావు, దిసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని, మద్దిపట్ల శివరామకృష్ణ , సూర్యదేవర రంజిత్ కుమార్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవం



**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి పెద్ద మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేకువ నుండే ఆలయం వద్ద ప్రత్యేక పూజలు అర్చనలు కుంకుమ పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామానికి చెందిన యువత ముగ్గుల పోటీలను నిర్వహించే విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

## శ్రమదానంతో రోడ్డు నిర్మాణం

### రెండు కిలోమీటర్ల రోడ్డు పూర్తి.




**అనంతగిరి,అస్త్రం ప్రతినిధి :** అల్లూరి జిల్లా,అనంతగిరి మండలం పరిధిలో గల పినకోట పంచాయతీ, బల్లగరువు నుండి వాజంగి నుండి గుమ్మంతి రోడ్డును ఆయా గ్రామాల గిరిజనులు శ్రమదానం తో మరమ్మత్తులు చేసుకున్నారు. ఈ రోడ్డు మార్గంలో మూడు పంచాయతీలు జీనబాడు, పెదకోట,పినకోట పంచాయతీలకు చెందిన కొండశిఖర 11 గ్రామాలకు చెందిన 1500 మంది జనాభా ఉన్నారు.2018-19లో రూ.38 లక్షలతో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఫార్మేషన్ ఆఫ్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు.2022లో రూ.1 ఒక కోటి50 లక్షలు మెటల్ రోడ్డు నిమిత్తం పంచాయతీరాజ్ శాఖ కు అప్పగించారు. మూడు కల్వర్ట్స్ నిర్మాణం చేశారు. రోడ్డు పని చేపట్టలేదు,అప్పట్లో భారీ వర్షాలు రావడంతో రోడ్డు మొత్తం కొట్టుకుపోయింది.2024 డిసెంబర్ 22న ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ గుమ్మంతి నుండి రాచకిలం,రెడ్డి పాడు గ్రామాలకుపంచాయతీరాజ్ ద్వారా రూ.5 కోట్ల యాభై లక్షల రూపాయలతో నిధులు మంజూరు చేశారు, రాచకిలం గ్రామానికి వెళ్లలేక బల్లగరువు గ్రామంలో బహిరంగ సభ,శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. బల్లగరు నుండి దాయర్తి రోడ్డు నిర్మాణం చేస్తే గాని రాచకిలం రోడ్డుకి మెటీరియల్ వెళ్లే పరిస్థితి లేదు. ఇటువంటి పరిస్థితుల్లో బల్లగరువు నుండి వయా గుమ్మంతి,దాయర్తి నుండి మద్రబు నుండి తునీసిబు వరకు 12 కిలోమీటర్లు జన్మన్ (పివిటీజి)క్రింద రూ.11 కోట్ల 60 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసామని, గత రెండు నెలల నుంచి అధికారులు చెప్తున్నారు. దాయర్తి గ్రామం నుండి మద్రబు వయా తునిసీబు గ్రామాలకి ఫారెస్ట్ అనుమతులు నేటికీ లేవు. నిధులు మంజూరైన రోడ్లు ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియని పరిస్థితిలో పిసు మామిడి, గుమ్మంతి గ్రామస్తులు కలిపి గత ఐదు రోజులు 40 మంది రెండు కిలోమీటర్ రోడ్డు బాగు చేసుకోన్నారు. శ్రమదానం చేయడం ద్వారా రెండు కిలోమీటర్లు నిర్మాణం చేసుకోవడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి మంజూరైన తారు రోడ్లు పనులు వెంటనే ప్రారంభించక పోతే మే జూన్ నెలలో భారీ వర్షాలు పడతాయని రోడ్డు పనులు జరగవు తక్షణమే పనులు ప్రారంభించాలని గ్రామస్తులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కొర్ర జమ్ములు, గేమ్మెల జమ్మలు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



# కుచ్చు టోపీ పెడుతున్నా యాప్‌లు

### లబోదిబోమంటున్న బాధితులు

### 75 లక్షల వరకు పెట్టుబడి పెట్టినట్లు బోగట్టా!!!




**హుకుంపేట, అస్త్రం ప్రతినిధి :** డబ్బులు పెట్టుబడి పెడితే తక్కువ కాలంలోనే పది రెట్ల ఆదాయం వస్తుందని నమ్మార.లక్షలాది రూపాయలు పెట్టు బడి పెట్టారు.టోపీ పెట్టాక లబోదిబో మంటున్నా సంఘటన అల్లూరి సీతారామరాజు జిల్లాలో చోటు చేసుకుంది.సంఘటనకు సంబంధించి భాదితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మొదట కొంతమందికి డబ్బులు రావడంతో తమకు కూడా లాభం వస్తుందని ఒకరి తరువాత ఒకరు పెట్టుబడులు పెట్టారు.దింతో యాప్ కుభారీగా ఆదాయం రావడంతో ఆ యాప్ బోర్డు తిప్పేసింది. రూ.లక్షల్లో మోసపోయిన బాధితులుడబ్బులు కట్టిన బాధితులు ఒకరి ముఖాలు ఒకరు చూసుకుంటున్నారు. ఈ ఘటన అల్లూరి జిల్లాలో చోటు చేసుకుంది. హుకుంపేట మండలానికి చెందిన కొందరు యువత గతేడాది నవంబరులో డేక్లాతం అనే యాప్ను డౌన్లోడ్ చేసుకున్నారు. ఈ యాప్లో డబ్బులు జమ అవుతాయని పాడేరులో ఉన్న కొంతమంది యువత ద్వారాతెలుసుకున్నారు. ఈ యాప్ ద్వారా నగదు జమ చేస్తే 48 రోజుల్లో పది రెట్లు సొమ్ము అధికంగా వస్తుందని భావించారు. నవంబర్, డిసెంబర్ నెలల్లో ఇది బాగానే పని చేయడంతో అందరు దీనిపై ఆసక్తి కనబర్చారు. దీంతో హుకుంపేట చుట్టూపక్కల గ్రామాలకు చెందిన యువత డేక్లేతం యాప్ను వందలాది మంది డౌన్లోడ్ చేసుకుని పెట్టుబడి పెట్టారు.ఇటీవల జనవరి ఒకటి నుంచి ఈ యాప్ నిర్వాహకులు ప్రత్యేక ఆఫర్లు ఇవ్వడంతో అధిక మొత్తంలో నగదు జమ చేశారు. అయితే కంపెనీ నుంచి ఎటువంటి నగదు ఖాతాల్లో జమ కాకపోవడం, డేక్లతం యాప్ పని చేయకపోవడంతో తాము మోసపోయామని బాధితులు గుర్తించారు. రూ.75 లక్షల వరకు మోసపోయినట్లు బాధితులు చెబుతున్నారు. యాప్ నిర్వాహకులు బోర్డు తిప్పేయడంతో వందలాది మంది బాధితులులబోదిబోమంటున్నారు.

# 1/70 చట్టంపై స్పీకర్ అయ్యన్న వ్యాఖ్యల్లో తప్పేముంది..?

### శ్రీరామ రైతు సంక్షేమ సేవా సంఘం ఫౌండర్ కె.వి రమణ.



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** గత నెల 27న విశాఖపట్నంలో జరిగిన ప్రాంతీయ పెట్టుబడిదారుల సదస్సులో 1/ 70 చట్టాన్ని సవరించాలని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాటల్లో తప్పేముందని గిరిజన సంఘాలు దీనిపై రాద్ధాంతం చేయడం సరికాదని శ్రీరామ రైతు సంక్షేమ సంఘం ఫౌండర్ కె.వి రమణ అన్నారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనుల భూములకు రక్షణ కల్పించే ఉద్దేశంతో 1/70 చట్టాన్ని 1970 సంవత్సరంలో 1/59 స్థానంలో కొన్ని మార్పులు చేసి తీసుకువచ్చారని నేటికీ ఆ చట్టం వచ్చి 55 సంవత్సరాలు కావలస్తుందని, అప్పటికి ఇప్పటికీ గిరిజనుల జీవన విధానంలో చాలా మార్పులు వచ్చాయని గిరిజనులు కూడా విద్యావంతులయ్యారని, ఇప్పుడు కూడా ఇదే చట్టం ఉండడం వలన గిరిజనులకి ఎక్కువ నష్టం అని అన్నారు. గిరిజన ప్రాంతంలో గిరిజన ఉద్యోగులు ఇల్లు నిర్మించుకుంటే 1/70 చట్టం వలన వారికి బ్యాంకులు, హౌసింగ్ రుణాలను ఇవ్వవని, దీనివలన ప్రైవేటు రుణాలు తీసుకొని ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, అలాగే వాళ్ళ ఆర్థిక అవసరాలకు వాళ్ల భూములు అమ్ముదాం అన్నా, కొనేవారు ఉండరని దీనివలన 30, 40 ఎకరాలు ఉన్న గిరిజన రైతులు కూడా ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, ఇదే అదునుగా చూసుకొని మైదాన ప్రాంతం నుంచి గిరిజన ప్రాంతాలకు వలస వచ్చిన గిరిజనులు తక్కువ రేట్లకు వారి దగ్గర నుంచి భూములను కొనుగోలు చేస్తున్నారని గిరిజనులే గిరిజనులను మోసం చేస్తున్నారని, ఇలా అనేక రకాలుగా గిరిజనులకు 1/70 చట్టం గుదిబండగా తయారైందని కె.వి.రమణ అన్నారు. గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనేతరులకు కూడా ఈ చట్టం వలన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఏజెన్సీ ప్రాంతంలో వందల సంవత్సరాల నుండి జీవిస్తున్న గిరిజనేతరులను గిరిజన సంఘాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, భారతదేశంలో పుట్టి గిరిజనేతరులు గిరిజన ప్రాంతంలో బానిసలుగా బతుకుతున్నారని, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు కూడా వారు పొందలేని స్థితిలో ఈ 1/70 చట్టం వలన జీవించవలసి వస్తుందని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 13 ప్రకారం ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే చట్టాలు,శాసనాలు చెల్లనేరవని కె.వి.రమణ. అన్నారు. 1/70 చట్టాన్ని సవరణ చేస్తే గిరిజన ప్రాంతాలు పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతాయని, గిరిజనులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయని, గిరిజనులు ఆర్థికంగా పురోగతి సాధిస్తారని, కానీ గిరిజన సంఘాలు స్వార్థ పూర్వకముగా గిరిజనులను తప్పుదోవ పట్టిస్తూ సంఘ నాయకులు వారి మనుగడ కోసం, లేనిపోనివి చెప్పి అమాయక గిరిజనులను రెచ్చగొడుతున్నారని ఇప్పటికైనా గిరిజన మేధావులు, విద్యావంతులు నిజాలను గ్రహించాలని 1/70 చట్టాన్ని సవరించి ప్రస్తుత కాలానికి అనుగుణంగా మార్పులు తీసుకువస్తే ఇటు గిరిజనుల జీవితాలు, ఏళ్ల తరబడి గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనేతుల జీవితాలు బాగుపడతాయని, ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న వ్యాఖ్యలకు పూర్తి మద్దతు తెలుపుతున్నామని శ్రీరామ రైతు సంక్షేమ సేవా సంఘం ఫౌండర్ కె.వి రమణ అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొట్టాన రాము, కార్యదర్శి గవిరెడ్డి అవతారం, కొటాన అక్కు నాయుడు, గవిరెడ్డి దేముడు నాయుడు (సింహా), తోట దేవుడు, మిడతాడు సింహాచలం నాయుడు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## మండలంలో తూనికల కొలతల శాఖ దాడులు

### వ్యాపారస్తులకు హెచ్చరికలు

**ముంచంగి పుట్టు అస్త్రం ప్రతినిధి :** మండల కేంద్రంలో శనివారం జరిగిన వారపు సంతలో వివిధ ప్రాంతాలకు చెందిన అపరాల వ్యాపారస్తులు ఎలక్ట్రికల్ కాటల్లో లో గిరిజన రైతులకు చేస్తున్న మోసాలపై విశాఖ, అనకాపల్లి జిల్లాల తూనికల కొలతల అధికారులు కొరడా ఝుళిపించారు. ఈ సందర్భంగా శనివారం జిసిసి గోదాము ఎదుట జోలపుట్టు, ముంచంగిపుట్టు మండల వివిధ గ్రామాలకు చెందిన, అపరాల వ్యాపారస్తులు, గిరిజన రైతులకు చేస్తున్న మోసాలపై తూలికల కొలతల విశాఖపట్నం డిప్యూటీ కంట్రోలర్ కే టి రవికుమార్, అనకాపల్లి అసిస్టెంట్ కంట్రోలర్, బి రామచంద్రయ్య లు ఆకస్మికంగా తనిఖీ చేపట్టి మోసాలను గుర్తించారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజన రైతులపై అపరాల వ్యాపారస్తులు ఎలక్ట్రికల్ కాటన్ లో తూకాల్లో మోసాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసాలు చేసిన ముగ్గురు అపరాల వ్యాపారస్తులపై ఒక్కొక్కరికి 5000 రూపాయలు జరిమానా విధిస్తూనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీలు లేని రెండు కాటాల పై ఒక్కొక్కరికి జరిమానా విధించారు. ఎలక్ట్రిక్ కాటన్ లో 10 కేజీల తూకం గుండు వేయగా అందులో కేజీ తక్కువ తూకం రావడంపై వ్యాపారస్తులపై మండిపడ్డారు. అలాగే వివిధ కిరణా షాపుల్లో తనిఖీలు నిర్వహించగా పాల ప్యాకెట్లపై ఎమ్మార్పీ రేట్ల కన్నా రెండు రూపాయలు ఎక్కువ చొప్పున అమ్మడంతో వారిపై జరిమానాలు విధించమన్నారు. ఇదిలా ఉండగా మండల కేంద్రంలో గల బంగారం షాపులో కొనుగోలుదారులపై అధిక రేట్లు తీసుకోవటం బిల్లులు సరిగా లేకపోవడం అలాగే బిల్లులో ఎక్కువ డబ్బులు చూపించడం పై బంగారం షాపు వ్యాపారస్తుడిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ జరిమానా విధించామన్నారు. వ్యాపారస్తులు గిరిజన రైతులకు ప్రజలకు మోసాలు చేస్తే కేసులో నమోదు చేసి అధిక మొత్తంలో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. మరో మారు తనిఖీల సమయంలో అపరాల వ్యాపారస్తులు గాని కిరాణా దుకాణాలు వ్యాపారస్తులు కానీ బంగారు షాపుల్లో కానీ మోసాలు చేస్తే సదరు యజమానులపై కేసులు నమోదు చేసి షాపులను, సీజ్ చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ సిటీ తూనికల కొలతల ఇన్స్పెక్టర్ వి రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ అమలుతో పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం రద్దు..

### ఎస్పీ వకుల్ జిందల్.



**విజయనగరం అస్త్రం ప్రతినిధి :** జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలుతో పోలీసు కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహించే పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టంను రద్దు చేస్తున్నట్లుగా ఎస్పీ వకుల్ జిందల్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషను షెడ్యూలు, నోటిఫికేషను విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ జనవరి 29 నుండి మార్చి 8 వరకు అమలులోకి ఉన్నందున రద్దు చేసినట్లుగా ఎస్పీ తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన తరువాతనే పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం'ను జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, ఫిర్యాదులు చేసేందుకు జిల్లా పోలీసు కార్యాలయంకు వచ్చి ఇబ్బంది పడవద్దని విజ్ఞప్తి చేసారు.

## 7,500 ఆదర్శ పాథమిక పాఠశాలల ఏర్పాటు

**అమరావతి ఉత్తరాంధ్ర బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి 7,500 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. జీవో-117ను రద్దు చేసి కొత్త విధానాన్ని తీసుకురాబోతుంది. 1-5 తరగతులు ఉండే ఈ పాఠశాలల్లో తరగతికి ఒక టీచర్‌ను కేటాయించనుంది. కనీసం 60 మంది ఉండాలనే నిబంధన పెట్టినా 50 మంది ఉన్నప్పటికీ 'ఆదర్శ బడులుగా' గుర్తించాలని నిర్ణయించింది.





## సూరిబాబుని పరామర్శించిన నీలపు సూరిబాబు

**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి :** వైసిపిఐటి విభాగం ప్రెసిడెంట్ నీలపు సూరిబాబుమానవత్వంతో తన మిత్రుడు గోర సూరిబాబు అనారోగ్య కారణంగా నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవిషయం తెలుసుకొనిడాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని వైసీపీ సీనియర్ నేత నీలపు సూరిబాబు కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి ముఖ్య నేత రామ్మూర్తి సూరిబాబుపాల్గొన్నారు.

## పొలాల్లో పేకాట ఆడుతున్న ముగ్గురుని అదుపులో తీసుకున్న ఎస్ఐ

**పేకాట ఆడుతున్న వారి వద్ద నుండి 10,840 నగదు స్వాధీనం**



**మర్రిపూడి : అస్త్రం న్యూస్:** మండలంలోని కాకర్ల పొలాలలో పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో ఎస్సై రమేష్ బాబు తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులో తీసుకోవడం జరిగిందని వారి వద్ద నుండి 10840 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రమేష్ బాబు తెలియజేశారు. పేకాట ఆడుతున్న వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పలుస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైనా సరే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించడం జరిగింది. అంతేకాకుండా ఎవరైనా సరే మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు తెలియపరచాలని అలా తెలియపరిచిన వారి వివరాలు గోపెయంగా ఉంచబడతాయని ఎస్ఐ రమేష్ బాబు అన్నారు.

## విద్యార్థి ఫీజ్ రీఎంబర్స్ మెంట్ పోరు బాట విజయవంతం చెయ్యాలి

**మాజీ మంత్రి వై ఎస్ ఆర్ సి పి పి ఎ సి సభ్యుడు ఆదిమూలపు సురేష్ పిలుపు**



**సింగరాయకొండ : అస్త్రం న్యూస్ :** శనివారం సింగరాయకొండ లోని తన క్యాంపు కార్యాలయంలో వై ఎస్ ఆర్ సి పి పిలుపు మేరకు ఈ నెల 5 వ తేదీ న రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన విద్యార్థుల ఫీజ్ రిఎంబర్స్ మెంట్ పోరు బాట పోస్టర్ ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన విద్యార్థి వ్యతిరేక విధానాలు, ఫీజ్ రీఎంబర్చ్ మెంట్ అమలు లో జరుగుతున్న కోతలు, కాలయాపన కి నిరసనగా వైఎస్సార్ సీపీ చేపట్టిన పోరు బాట కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కదిలి రావాలని పిలుపు ఇచ్చారు. పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాలలోని పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పోరు బాట లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపి నియోజకవర్గం, సింగరాయకొండ మండల వై ఎస్ ఆర్ సి పి నాయకులు, క్రియాశీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్ పండగ రానే వచ్చింది

**దుంబ్రిగుడ /అస్త్రం న్యూస్ :** దుంబ్రిగుడ మండల పరిధిలో గల పంచాయతీ లలో శనివారం ఉదయం నుంచి సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు పెన్షన్ పంపిణి కార్యక్రమన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారుల ఇళ్లలోకి వెళ్లి పెన్షన్ నగదును అందజేశారు. అనంతరం టిడిపి మండల అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తున్నారని తెలిపారు. సచివాలయం సిబ్బంది లక్ష్మణ్ పాల్గొన్నారు.







## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేతలు అధికారులు

**ప్రజా ప్రతినిధులతో కలిసి పెన్షన్లు పంపిణీ**

**మండలంలో 97% పెన్షన్లు పంపిణీ చేసిన సచివాలయ సిబ్బంది**

**పొన్నలూరు : అస్త్రం న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి డి. వరలక్ష్మి, మండల అభివృద్ధి అధికారి డాక్టర్ పి సుజాత పరివేక్షణలో టిడిపి నేతలతో కలసి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి, డాక్టర్ పి.సుజాత మండల ప్రత్యేక అధికారి డి. వరలక్ష్మి మాట్లాడుతూ మండలం పరిధిలో 12 నూతన పెన్షన్లు శాంక్షన్ అయ్యాయని తెలియజేశారు. అంతేకాకుండా మండలం మొత్తం మీద 6,113 పెన్షన్లు ఉండగా అందులో 97% పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని వారు తెలియజేశారు. మండల అధ్యక్షులు అనుమోలు సాంబయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి పెన్షన్లు 6000కు పెంచడం గొప్ప విషయమని వారు అన్నారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామీణ ప్రాంతాలలు అభివృద్ధి చెందుతున్నాయని ఆయన అన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ గంధం స్వప్న, టిడిపి సీనియర్ నాయకులు మండల ప్రసాదు, మండవ మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రవణమ్మ, పంచాయతీ కార్యదర్శి నారాయణ, పంచాయతీ కార్యదర్శి ముప్పరాజు, వెల్ఫేర్ అసిస్టెంట్ సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.






## సర్పంచ్ పెరట్లో ప్రకృతివింతలు


**అరకేజీ వంకాయ, 8 అడుగుల తోటకూర మొక్క**






**దేవీపట్నం అస్త్రం ప్రతినిధి:** ఏదైనా వింతలు జరిగితే కలికాలం అనడం సంప్రదాయంగా వస్తున్న ప్రస్తుతం జరుగుతున్న వింతలను చూస్తుంటే వీరబ్రహ్మేంద్రస్వామి చెప్పిన మాటలు నిజమవుతున్నాయని కొంతమంది అభిప్రాయాలు అదేవిధంగా ప్రకృతి వింతలు సూపర్ లను ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. సర్పంచ్ కుంజం రాజామణి పెరట్లో అరకేజీ వంకాయ అందర్నీ అద్భుతపరిచింది. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరు వన్ ఏనుగుల గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో సర్పంచ్ కుంజం రాజామణి పెరటిలో అరకేజీ వంకాయ్, ఎనిమిది అడుగుల తోటకూర మొక్క కనువిందు చేస్తున్నాయి. వంకాయని చూసేందుకు ఇరుగుపరుగు చుట్టుపక్కల వారు వచ్చి ఏ విధంగా ఎలా పెంచారు మీరు అని రాజమణిని అనేక ప్రశ్నలు వేస్తూ మాకు ఆ చిట్కా చెబితే మేము కూడా మా పెరట్లో వంగ మొక్కలు వేస్తామని ఆమెను అడుగుతున్నారు. దీనికి ఆమె బదిలీస్తూ ఎరువు, పురుగుల మందు కూడా ఆ మొక్కకి పిచికారి చేయలేదని చెప్పారు. ఇలాగ ప్రకృతి కారణంగా అక్కడక్కడ వింతలు, విశేషాలు సర్వ సాధారణంగా కనిపిస్తాయని చెప్పారు.

## కేంద్ర బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన ఎంపీ



**నెల్లూరు : అస్త్రం న్యూస్ :** వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్.. అన్ని వర్గాలకు సమన్యాయం చేసిందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సహకార సమాఖ్య స్ఫూర్తిని గౌరవిస్తూ పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల సంక్షేమానికి బడ్జెట్ పెద్దపీట వేసిందని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత ఇన్ కమ్ టాక్స్ పరిధిని 12 లక్షలకు పెంచడం చాలా పెద్ద నిర్ణయమని, మధ్య తరగతి వర్గానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. %మీవీజు%లు, చిన్న పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తూ కేటాయింపును 5 కోట్ల నుంచి 10 కోట్లకు పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపన జరుగుతుందన్నారు. అన్ని సంక్షేమ పథకాలకు నిధులను పెంచిన కేంద్ర ప్రభుత్వం, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో మరో అడుగు ముందుకేసిందని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి మోదీ కి, ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ కి ధన్యవాదములు. తెలియజేశారు

**ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యత:** కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వడంపై ఎంపీ వేమిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలియజేశారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, విశాఖ స్టీల్‌కు రూ.3,295 కోట్లు, విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కి రూ. 186 కోట్లు, ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ. 162 కోట్లు సహా.. లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్ కి మద్దతుగా రూ. 375 కోట్లు, ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజెక్టుకు రూ.240 కోట్లు సహా ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు 2వ దశకు రూ.242.50 కోట్లు కేటాయించడం సంతోషకర విషయమన్నారు. అలాగే వికసిత్ భారత్ లక్ష్యాల్లో భాగంగా న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారని, తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్‌లో చేయూతనివ్వడం గొప్ప విషయమన్నారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్‌ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తూ.. మేకిన్ ఇండియా కోసం జాతీయ స్థాయి ప్రణాళిక రూపొందిస్తామని ప్రకటించడం ద్వారా స్వావలంబన సాధించే అవకాశం ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారని, సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బడ్జెట్‌లో అదనపు నిధులు కేటాయిస్తామని చెప్పడం విద్యకు కేంద్ర ప్రభుత్వం ఎంత ప్రాధాన్యతనిస్తుందో అర్థం అవుతోందన్నారు.

## శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**భక్తులు అందుతున్న వసతులపై అధికారులతో సమీక్ష**

**అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే**

**అన్నదాన సత్రంలో అందుతున్న భోజన సదుపాయాలపై భక్తులతో మాట్లాడిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



**కందుకూరు : అస్త్రం న్యూస్:** వలేటివారిపాలెం మండలం మాలకొండ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు..ముందుగా ఆలయ వేద పండితులు, అధికారులు ఎమ్మెల్యే కి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కి వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దర్శనం ఏర్పాట్లు చేయాలని, అన్నదాన ప్రసాద కేంద్రంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని చెప్పారు.. అక్కడ జరుగుతున్న పలు అభివృద్ధి పనులు పరిశీలించి అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాగర్ బాబు వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, వడ్డెళ్ళ రవిచంద్ర, కామినేని అశోక్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు...

## దేశ పురోభివృద్ధికి ఉపయోగపడే బడ్జెట్



**పామూరు : అస్త్రం న్యూస్ :** పేదల సంక్షేమానికి పెద్దపీట ఈ బడ్జెట్ ఏపీ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకారం అభినందనీయం అని కనిగిరి అసెంబ్లీ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య అన్నారు. ఈ సందర్భంగా శనివారం పామూరు లోని స్థానిక కార్యాలయం లో మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలకు లక్షల కోట్ల పన్నుల భారం తగ్గించారు. ప్రధాని మోదీ గుండెల్లో ఎప్పుడూ మధ్యతరగతి వారు ఉంటారు. ఆ విషయం మరోసారి ఈ బడ్జెట్‌తో నిరూపితమయింది. ఎన్డీఏ పాలనలో ప్రజల ఆదాయం గణనీయంగా పెరిగింది. దానికి తగ్గట్లుగానే పన్ను మినహాయింపులు ఇస్తూ ప్రజలు ఆర్థికంగా ఎదిగేలా చేయడానికి సంకల్పించిన కేంద్రానికి ఈ సందర్భంగా మధ్యతరగతి ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను. దేశ పురోభివృద్ధికి ఉపయోగపడే బడ్జెట్ అని కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ సంతృప్తి వ్యక్తం చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్ జీవ నాడి అయినా పోలవరం ప్రాజెక్టు అదనపు సాయం చేయడానికి, సవరించిన అంచనాలను కేంద్రం ఆమోదించడం ఆంధ్రప్రదేశ్‌కు గొప్ప వరం. అన్ని కేంద్ర పథకాల్లోనూ ఏపీకి మంచి వాటా ఉంటుంది. అమరావతికి గత బడ్జెట్‌లో చేసిన సాయంతో రూ. 40 వేల కోట్లు పనులు ప్రారంభమవుతున్నాయి. వచ్చే నాలుగేళ్లలో హడ్కో, ప్రపంచబ్యాంక్ సహా వివిధ వర్గాల నుంచి నిధులు వస్తాయి. డబుల్ ఇంజిన్ పాలన ప్రయోజనాలను ఏపీ గరిష్టంగా పొందుతోంది. విమాన కనెక్టివిటీ లేని కొండ ప్రాంతాలు, ఈశాన్య ప్రాంతాల్లో ఉడాన్ పథకం కింద చిన్నచిన్న విమానాశ్రయాలు, హెలిప్యాడ్‌లు నిర్మించే పథకాన్ని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. దీని వల్ల అరకు, పాడేరుకు విమాన కనెక్టివిటీ ఏర్పాటు చేసే అవకాశం ఏపీకి లభించబోతోంది. ఇంత అద్భుతమైన బడ్జెట్ ప్రకటించిన ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ కి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పామూరు బిజెపి మండల అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను, బిజెపి నాయకులు కొప్పరపు సుబ్బారావు, పెరమన విజయ్ కుమార్ చారి తదితరులు పాల్గొన్నారు.